RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 30 బుధవారం సంపుటి : 29 సంచిక : 99






2లో

# సేఫ్టీ మెగా క్యాంప్ నిర్వహించిన జాయింట్ కలెక్టర్

## పుల్లల చెరువు పంచాయతీలో 18 లక్షల నిధులు దుర్వినియోగం




- ఎవరీ ఆశా రాంబాబు
- కాంట్రాక్టర్ కాదు... సర్పంచ్ కాదు
- ఆయన అకౌంట్ కి 18 లక్షలు బిల్లులు ఎలా చెల్లించారు
- యం బుక్కు కూడా లేదు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్29):

పుల్లల చెరువు మేజర్ గ్రామపంచాయతీ లో 18 లక్షల రూపాయలు ఎటువంటి పనులు చేయకుండా పంచాయతీ కార్యదర్శి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు. సర్పంచ్ కి తెలియకుండా నే ఈ తతంగం జరగడం గమనార్హం.త్రాగునీటి బోర్లు మరమ్మత్తులు పేరున సిపిడబ్ల్యు స్కీం మరమ్మత్తుల పేర్లతో నిధులు దుర్వినియోగం చేసి దర్జాగా తిరుగుతున్న ఆ పంచాయతీ కార్యదర్శి ఎటువంటి పనులు చేయకుండా ఒక కాంట్రాక్టర్ కాని.. ఒక సర్పంచ్ కాని ఆశా రాంబాబు అనే వ్యక్తి అకౌంట్ కి 18 లక్షలు బిల్లులు చెల్లించారని సర్పంచ్ లబోదిబోమంటున్నారు .ఈ 18 లక్షల కి మేజర్ గ్రామ పంచాయతీలో ఒక్క పని చేసిన దాఖలాలు లేవనీ, గత సంవత్సరం 2024 నవంబర్ డిసెంబర్, 2025 సంవత్సరం జనవరి నెలలో పనులు చేసినట్లుగా బిల్లులు డ్రా చేసినట్లు ఆధారాలు ఉన్నాయని పుల్లల చెరువు మండలం జనరల్ బాడీ మీటింగ్ లో ఆ సర్పంచ్, ఆ కార్యదర్శి పై ఎంపీడీవో కు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. ఈ 18,00,000 నిధులు దుర్వినియోగంపై జిల్లా అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.ఈ నిధులు దుర్వినియోగంపై సర్పంచి ఈ పంచాయతీ కార్యదర్శి ఇలా చేశాడు అని ఓ మాజీ ప్రజాప్రతినిధికి దగ్గర లబోదిబోమన్నారని సమాచారం.

## కంభం చెరువు అభివృద్ధికి తొలి అడుగు

- ఫలించనున్న ఎమ్మెల్యే ముత్తుముల కృషి





అగ్నిన్యూస్,కంభం(ఏప్రిల్29): కంభం చెరువును టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రభుత్వానికి విన్నవించారు.మంగళవారం జిల్లా టూరిజం అధికారి అద్దంకి రమ్యతో కలిసి కంభం చెరువును ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరిశీలించారు. మరో ఏడాదిలోగా కంభం చెరువు పూర్తి స్థాయిలో టూరిజం కేంద్రంగా మారనున్నదని,ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పట్టుదలతో కంభం ప్రజల దశబ్దాల నాటి కల తీరనుంది.

## నెల్లూరు పార్లమెంటు పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్యే జంకె



- ప్రకటించిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధిష్టానం

అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 29):

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులను ప్రకటించింది. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకునిగా మార్కాపురం మాజీ ఎమ్మెల్యే,మాజీ ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి ని నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేసింది. జంకె వెంకటరెడ్డి గతంలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా పనిచేశారు. రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా, పార్టీకి క్రమశిక్షణ గల నాయకునిగా పనిచేశారు. నెల్లూరు రాజకీయంగా ఎంతో పరిపక్వత కలిగిన జిల్లా, అలాంటి జిల్లాకు పార్టీ పరిశీలకులుగా జంకె వెంకటరెడ్డి ని నియమించడం పట్ల మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జంకె అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం



- రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి
- అమరావతి అందరిది... రాష్ట్రానికి ఆత్మ వంటిది
- బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ పివి కృష్ణారావు

అగ్ని న్యూస్,అమరావతి (ఏప్రిల్ 29): రాజధాని పనుల పున: ప్రారంభానికి మే 2వ తేదీన రాష్ట్రానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని బిజెపి నేత పీవీ కృష్ణారావు పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఆయన మంగళవారం మీడియా కు ఒక ప్రకటన విడుదల చేశారు.ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలి అనిఅన్నారు.అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీఏ విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేశారని,తెలంగాణకు హైదరాబద్, 2లో

## సేఫ్టీ మెగా క్యాంప్ నిర్వహించిన జాయింట్ కలెక్టర్

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 29): జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ మంగళవారం రెవిన్యూ, అగ్నిమాపక బృందం, మున్సిపాలిటీ, తూనికలు కొలతల అధికారులతో గ్యాస్ గోడౌన్లు, పెట్రోల్ బంక్ లు, సినిమా థియేటర్లు, గోదాముల ను తనిఖీ చేసి వాటిలో సేఫ్టీ మెజర్మెంట్స్ ఎలా ఉపయోగిస్తున్నారు వంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు. వాటిపైన సంబంధిత అధికారులతో మాట్లాడి పలు సూచనలు, సలహాలు తెలిపారు. రేషన్ షాపు లకి వెళ్లే సరుకులు నిర్ణీత సమయంలో వెళ్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తర్లుపాడు మండలం లోని తుమ్మల చెరువు గ్రామంలో బోడ తో ఏర్పాటు చేసిన కోళ్ల ఫారం కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా కోళ్ల ఫారం షెడ్డు కొంత భాగం కాలిపోయిన ప్రదేశాన్ని పరిశీలించి షెడ్డు యజమానికి పలు సూచనలు చేసి ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్,తహసిల్దార్ చిరంజీవి, అగ్నిమాపక అధికారి రామకృష్ణ, గోడౌన్ డిటి రామకృష్ణ, మున్సిపల్ అధికారులు డి ఈ శ్రీనివాసులు,ఏ ఈ ఉమామహేశ్వరరావు లు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం

మొదటి పేజి తరువాయి ...

కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోందని అదే విధంగా మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని, అందుకు సీఎం చంద్రబాబు నాయుడు, ఏపీ రాజధానిగా అమరావతిని నిర్మిస్తున్నారని, రాష్ట్రానికి అమరావతి ఆత్మ వంటిదన్నారు.




# మందు బాబు ల ఆగడాలు



- రోడ్డు పైనే యధేచ్ఛగా మద్య సేవనం
- వ్యాపారం కోసం పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- అడపాదడపా చర్యలతో సర్దుకుపోతున్న పోలీసులు

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 29): పట్టణం లోని శ్రీనివాస థియేటర్ రోడ్డు లో గల మధు చిన్నపిల్లల హాస్పిటల్ వద్ద పగలు రాత్రి తేడా లేకుండా మందుబాబులు రోడ్డు పైనే మద్యం తాగి, వచ్చే పోయే వారితో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల కాలంలో మద్యం బాబుల ఆగడాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. బార్ లు, వైన్ షాపు ల వద్ద మందుబాబుల సందడి మరీ ఎక్కువ అయింది. ఇక బెల్ట్ షాపులు ఎలాగూ ఉండడం వల్ల మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారు. ఏం వీది లో చూసినా, మద్యం సేవిస్తున్న వ్యక్తులు దర్శనమిస్తున్నారు. ఇటీవల ఆరుబయట మద్యం సేవిస్తున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. అయితే ఆ ప్రక్రియ యధేచ్ఛగా సాగక పోవడంతో మందు బాబు ల కు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇక నైనా పోలీసులు మందు బాబు ల పై కాస్తా దృష్టి సారించాలి అని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా స్థాయి ట్రెజరీ అసోసియేషన్ ఎంపికైన వారిని అభినందించిన ఎన్జీవో అసోసియేషన్ ప్రతినిధులు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 29): ట్రెజరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మార్కాపురం సబ్ ట్రెజరీ అధికారి కృష్ణ ను, మార్కాపురం ట్రెజరీ నుండి జిల్లా మహిళా కార్యదర్శిగా ఎంపికైన హేమలత ను మంగళవారం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, ట్రెజరీ కార్యాలయ ఆవరణలో సన్మానించి వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగులకు సకాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సర్వీసు కార్యక్రమాలను చేయాలని ఈ సందర్భంగా వక్తలు ట్రెజరీ అధికారులకు తెలియజేశారు. ఇందులో పాల్గొన్న వారిలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మార్కాపురం తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బి వి శ్రీనివాస శాస్త్రి, వడ్డమాని శ్రీనివాసు, గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, గ్రేడ్ 3, గ్రేడ్ 4 ఇద్దరు పంచాయతీ విభాగాల కార్యదర్శులు విజయలక్ష్మి, సుధారాణి, రంగారెడ్డి, శ్రీహరి, గురువులు, శ్రీలక్ష్మి, మండల ప్రజా పరిషత్ సిబ్బంది రామసుబ్బారెడ్డి టైపిస్టు డిఇఓ మల్లికార్జున్ రెహమాన్ పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నిలువ నీడ లేదు... నిల్చునే జాగా లేదు...!






అగ్ని న్యూస్,పొదిలి (ఏప్రిల్ 29): పట్టణంలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో నిల్చునే స్థలం లేక ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఎర్రటి ఎండలో కనీసం తలదాచుకొనే పరిస్థితి లేక ప్రయాణికులు బస్సుల కోసం వేచి చుడాల్సిన పరిస్థితి. శఅటు అధికారులు గాని, ఇటు ప్రజా ప్రతినిధులు గాని చొరవ చూపక పోవడం చాల బాధాకరం. ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి కనీసం మహిళల కోసం తాత్కాలిక బయో టాయిలెట్స్ అయిన ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించి పెద్ద బస్టాండ్ సెంటర్లో ప్రయాణికుల కొసం షెల్టర్ అయిన ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.




## అదనపు ఆర్థిక సహాయాన్ని గృహ నిర్మాణ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్29): సబ్ డివిజన్ పరిధిలో ఉన్న 6 మండలాల గృహ నిర్మాణ సంస్థ మండల ఇంచార్జిలు, వర్క్ ఇన్స్పెక్టర్ లతో గిద్దలూరు సబ్ డివిజన్ కార్యాలయంలో పథక సంచాలకులు,ఒంగోలు గృహ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పి.డి మాట్లాడుతూ పి యం ఏ వై జి(1.0) పథకంలో మంజూరు కాబడి నిర్మాణము లో ఉన్న గృహాలకు ప్రభుత్వము వారు ఎస్సీ, బీసీ లకు అదనంగా రూ. 50000, ఎస్టీ లకు రూ, 75,000, పి వి టి జి ఎస్టీ చెంచులకు రూ. 1,00,000 లు అదనంగా ఆర్థిక సహాయము చేస్తుందనీ తెలిపారు. కావున పెంచిన సహాయాన్ని ఉపయోగించుకొని సదరు లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించడం జరిగినది. సమావేశం అనంతరము పి.డి గిద్దలూరు అర్బన్ పరిధిలో ఉన్న నల్లబండ బజారు లేఔట్ ను సందర్శించి లేఔట్ నందు ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. పై విషయము పై సంబంధిత సంస్థ అధికారులు ప్రతి లబ్దిదారుని కలుసుకొని ప్రభుత్వము వారు అదనంగా ఇచ్చే ఆర్థిక సహాయమును తెలియపరిచి వారి యొక్క ఇంటి నిర్మాణము పూర్తి అగునట్లు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశములో షేక్ ఖదీర్ బాష, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ గిద్దలూరు సబ్ డివిజన్, 6 మండలాల మండలఇంచార్జిలు, వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## అమ్మవారికి బంగారు ముక్కు పుడక సమర్పణ



అగ్నిన్యూస్,సిఎస్ పురం (ఏప్రిల్29):చంద్రశేఖరపురం మండలం అయ్యాలూరివారి పల్లి పంచాయితి పరిధిలో గల శ్రీ శ్రీదేవి భూదేవీ సమేత తిరుమల నాద స్వామి దేవాలయం నందు (తిరుమల కొండ ) అక్షయ తృతీయ పర్వదినానికి ప్రత్యేక స్థానం ఉంది. వైశాఖ శుద్ధ తదియ రోజైన ఈ రోజు పరమ శివుని అనుగ్రహంతో కుబేరుడు సంపదలకు రక్షకుడిగా నియమితుడు అయిన రోజు,మహాలక్ష్మి శ్రీవిష్ణు వివాహం చేసుకున్న శుభదినంగా మన పురాణాల్లో పేర్కొన్నారు.ఈ పర్వదినం సంధర్భంగా జినుగువారిపల్లి వాస్తవ్యులు భాగ్యనగరం (హైద్రాబాద్) లో స్థిరపడిన మున్నయ్య ధర్మపత్నీ సునీత,అల్లుడు నారాయణ ధర్మపత్నీ హైమావతి, పుత్రులు హరి నారాయణ,హరి చరణ్,పద్మావతి కుటుంబ సభ్యులు శ్రీ శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ తిరుమల నాద స్వామి వారికి పట్టు వస్త్రాలు అమ్మవారు ఇరువురికి బంగారం ముక్కు పుడుకను స్వామివారి సేవకుడు రామమూర్తి స్వామి వారికి అందచేశారు.తరవాత స్వామివారి దర్శిచుకున్నారు. ఆ మహాలక్ష్మి కృప కటాక్షం అందరికీ లభించాలని కోరుకున్నారు.



## ప్రైవేట్ పాఠశాలలో ఉచిత సీట్ల కోసం దరఖాస్తు చేసుకోండి

- ఎం ఈ ఓ గిరిధర శర్మ

అగ్ని న్యూస్, కంభం (ఏప్రిల్ 29): ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో 25 శాతం ఫ్రీ సీట్ల కోసం మే నెల 15 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రాచర్ల మండల విద్యాశాఖ అధికారి వారణాసి గిరిధర శర్మ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాల పిల్లలకు,బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేట్ స్కూల్లో లో ఒకటవ తరగతి ప్రవేశాలలో 25 శాతం విద్యార్థులు చేరే అవకాశం ఉంటుందని అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. మే నెల 15 వ తేదీ లోపు దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. చట్టంలోని సెక్షన్ 12(1)సి మేరకు ఈ అడ్మిషన్ లు జరుగుతాయన్నారు ఈ సెక్షన్ నిబంధనల ప్రకారం ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ ఎస్టీ ఇతర వెనుకబడిన వర్గాలకు సంబంధించి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రు.1.20 లక్షలు, పట్టణ ప్రాంతంలో రు.1.44 లక్షల లోపు ఉండాలన్నారు.ఆధార్ కార్డు, బియ్యం కార్డు డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి జత చేసి ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు ప్రతి గ్రామంలో ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ పై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు




(అగ్ని ప్రతినిధి,అమరావతి)

ఆంధ్రప్రదేశ్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ కార్పొరేషన్ (ఆప్కోస్)పై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకునే ప్రస్తుత వ్యవస్థపై సమీక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు ఉపసంఘంలో మున్సిపల్ మంత్రి నారాయణ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారు. ప్రస్తుత వ్యవస్థ కంటే మరింత జవాబుదారీగా, సమర్థవంతంగా, పారదర్శకంగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియామకాలు, వారి సంక్షేమాన్ని ఎలా పెంపొందించాలన్న దానిపై నివేదిక ఇవ్వనుంది.

# రేషన్ కార్డు ఈ కె వై సీ

## గడువు నేటితో ముగింపు




అగ్ని న్యూస్, కొమరోలు (ఏప్రిల్ 29): కొమరోలు మండలంలో ఇప్పటి వరకు రేషన్ కార్డు ఈకె వై సీ చే పించుకోని  వారు వెంటనే రేషన్ డీలర్ల వద్ద కు వెళ్లి  ఈ కె వై సీ చేపించుకోవాలని తహసిల్దార్ డి.భాగ్య లక్ష్మి తెలిపారు. బుధవారం ఈ కె వై సీ చేయించు కోని వారికి రేషన్ పంపిణీ నిలిపివేస్తారని ఆమె వివరించారు. అటువంటి వారి కొత్త ఏ టీ ఎం రేషన్ కార్డుల లో పేర్లు కూడా ఉండవని, అందువల్ల వెంటనే రేషన్ షాపు కు వెళ్లి ఈ కె వై సీ చెపించుకోవాలని ఆమె స్పష్టం చేశారు.

# ఏయంసీ చైర్మన్ బాలయ్య కు ఘన సత్కారం



అగ్ని న్యూస్,గిద్దలూరు(ఏప్రిల్ 29):  గిద్దలూరు యూత్ కార్యవర్గ కమిటీ మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాగిద్దలూరు ఎయంసీ చైర్మన్ గా నియమితులైన యాదవ నేత బైలడుగు బాలయ్య ని ఘనంగా సత్కరించారు. అనంతరం యూత్ కార్యవర్గ కమిటీ సభ్యులను కూడా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్ర శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఓ వెంకటయ్య, మీసాల గోపాల్ పాల్గొన్నారు.

# పద్మశ్రీ పురస్కారం అందుకున్న సహస్రావధాని మాడుగుల




(అగ్ని ప్రతినిధి, హైదరాబాద్)

బృహత్ ద్వి సహస్రావధాని, మహాకవి, బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగ ఫణి శర్మ ,52 సంవత్సరాలకు పైగా అవధానం మరియు తెలుగు , సంస్కృత సాహిత్య రంగాలకు చేసిన సేవలను గౌరవిస్తూ భారత కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. భారత ప్రధానమంత్రి  నరేంద్ర మోదీ, భారత హెూం మంత్రి అమిత్ షా సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన అభిమానులు, మాడుగుల కు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

పంతులు
మెన్స్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)